విశాలాంధ్ర
ప్రాంతీయం

13వ రోజుకు అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర-వినుకొండ: అంగన్వాడీల సమ్మె ఆదివారానికి 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రోడ్డుపై ఒంటి కాలు మీద నిలబడి సమ్మె చేశారు. 13 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వంలో ఇంత మంది అంగన్వాడీలు రోడ్డుపైకి తీసుకొచ్చినందుకు వారికి ఏమాత్రం కనికరం లేదా అందరూ నా అక్క చెల్లెలు నా అక్క చెల్లెమ్మలు అనే ముఖ్యమంత్రి అంగన్వాడీలు అక్క చెల్లెలు కారా ఎందుకు అనిపించడం లేదా వాళ్ల బాధలు అసలు ఎప్పుడైనా ఒక్కసారి అయినా అంగనవాడి సెంటర్ నైనా చూశారా ఎంతమంది వచ్చినా అంగనవాడి సెంటర్లో టీచర్ ఆయా నిర్వహించే బాధ్యత ఎవరు నిర్వహించలేరు. ఆ సంగతి అర్థమయ్యే స్థితిలో ముఖ్య మంత్రి లేకపో వడం నిజంగా మా దౌర్భాగ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నుండి ఏ.ఎల్, ప్రసన్న కుమారి, నాగజ్యోతి, కృష్ణకుమారి, సుజాత, ఆంజనేయులు, నాసర్ బి, ఏఐటీయూసీ నుండి పి. ఉమాశంకరి, రమాదేవి, పద్మ, ఉమామహేశ్వరి, సిఐటియు. నుండి రంగా, లక్ష్మి ,శ్రీదేవి, మొదలైన వారు పాల్గొని నిరసన తెలిపారు.

ఒంటి కాలుపై అంగన్‌వాడీల నిరసన

విశాలాంధ్ర-గుంటూరు : పొన్నూరు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆది వారం 13వ రోజు నిరసన చేపట్టారు. రిలే నిరాహార దీక్ష ప్రారంభించి అనంతరం ఒంటి కాలుపై ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేశారు. త్వరగా తమ సమస్యలను పరిష్కరించి తమను విధుల్లోకి తీసుకోవాలని వారు నినాదాలు చేశారు. అంగన్‌వాడీ నాయకులు పీడీ విజయలక్ష్మి, సుకన్య, పద్మజ, సౌమ్య, సీఐటీయూ నాయకుడు నిమ్మకూరు రమేష్ పాల్గొన్నారు.

కోడిపందేలరాయుళ్ల అరెస్ట్

విశాలాంధ్ర-పొన్నూరు : మాచవరం గ్రామ శివారులో ఆదివారం నిషేధిత కోడిపందాలు వేస్తున్న 11 మంది వ్యక్తులతో పాటు 6 బైకులు, 4 కోడిపుంజులను పొన్నూరు రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రూరల్ ఎస్సై భార్గవ్ తెలిపిన వివరాల ప్రకారం కోడిపందాలు వేస్తున్నారన్న ముందస్తు సమాచారంతో సిబ్బందితో వెళ్లి దాడి చేశామన్నారు. రూ.2650 వేలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి త్వరలో కోర్టుకు హాజరు పరుస్తామన్నారు.

ఖురాన్ కంఠస్థ పోటీల్లో జైన్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఆధ్యాత్మిక విద్య చిన్నతనం నుండి విద్యార్థులు అలవర్చుకోవడం ద్వారా సమాజంలో ఉత్తములుగా రాణించవచ్చని జైన్ హై స్కూల్ డైరెక్టర్ మొహమ్మద్ మున్ను అన్నారు. సంగడిగుంటలోని జైన్ హైస్కూల్లో యునైటెడ్ ఫోరం ఫర్ ఖురాన్ స్టడీస్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్ను మాట్లాడుతూ పవిత్ర ఖురాన్ గ్రంథంలోని అంశాలను ఆచరణలో తీసుకోవడం ద్వారా ఇహలోకం పరలోకాల్లో కూడా విజయవంతం కావచ్చని చెప్పారు. ఆధ్యాత్మికతను ప్రతి ఒక్కరూ కలిగి ఉండడం వల్ల శాంతి , సౌభ్రాతృత్వం, దయ, కరుణా లాంటి విషయాలు చిన్నతనం నుండే అలవడుతాయని చెప్పారు. యునైటెడ్ ఫోరం ఫర్ ఖురాన్ స్టడీస్ వారు సమాజంలో మంచిని పెంపొందించే విధంగా కార్యక్రమాలు రూపొందించడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. యునైటెడ్ ఫోరం ఫర్ ఖురాన్ స్టడీస్ జిల్లా అధ్యక్షులు జహీర్ సభ్యులు హిదాయతుల్ల బేగ్, అలీమ్, ముస్లిం ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాణాలు పోయేదాకా పట్టించుకోరా...

విశాలాంధ్ర-పొన్నూరు: పట్టణంలోని డివిసి కాలనీ వద్ద శ్రీరంగపురం ఛానల్ కాలువ గట్టు రోడ్డును రెండు వారాల క్రితం తవ్వి వదిలేశారు. కాలువ నివాస ప్రాంతాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందిగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. పెద్దగుంతగా తవ్విన ప్రాంతంలో ఎటువంటి హెచ్చరికలు లేకుండా వదిలేశారు. దీంతో చిన్నపిల్లలు ఆడుకోవటానికి వెళితే ప్రాణాలు పోతాయని తల్లిదండ్రులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించాలి.

అంగన్‌వాడీ సమ్మెకు ఏఐటీయూసీ మద్దతు

విశాలాంధ్ర-గుంటూరు : చేబ్రోలు మండల కార్యాలయం వద్ద 13వ రోజుకు చేరిన అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమ్మె కార్యక్రమానికి సీఐటీయూ నియోజకవర్గ కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించగా ఏఐటీయూసీ పొన్నూరు నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఆరేటి రామారావు, పుప్పాల సత్యనారాయణ అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెకు మద్దతు ప్రకటించి మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26 ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని, 62 సంవత్సరాల రిటైర్డ్ సర్వీసు పెంచి, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అంగన్‌వాడీ బిల్డింగులకు అద్దె బకాయిలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, వెంకటేశ్వర్లు, బాబు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్ ఫుడ్ కోర్ట్ ప్రారంభం

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక మార్కాపురం రోడ్డు నందు బి.ఎస్ ఫుడ్ కోర్ట్ నూతన ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న వైస్సార్ సీపీ నాయకులు వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు.

బ్రాహ్మణ కుటుంబాలకు సరకుల వితరణ

విశాలాంధ్ర-వినుకొండ: ఆర్థికంగా వెనుక బడిన బ్రాహ్మణ కుటుంబాలకు ప్రతి నెలా వినుకొండ బ్రాహ్మణ సేవా సమితి ఆదుకొనే దిశలో భాగంగా ఆదివారం జీవి.మాధవరావు కార్యాలయంలో 8 నిరుపేద కుటుంబములకు బియ్యం, నూతన వస్త్రములు అందజేశారు.. ఈ నెలలో దాతలు అయిన చింతల చెర్వు రాఘవేంద్ర రావు, ఎస్. ఎస్. మల్లి ఖార్జున శాస్త్రీ ,దిట్టకవి శ్రీనివాసా చార్యులు, జూనూతుల చంద్ర మౌళి శాస్త్రీ , వామరాజు హనుమంతరావు, జొన్నా భట్ల సుదర్శన శర్మ , యడవల్లి శ్రీనివాస శర్మ, పుట్టం రాజు నారాయణ రావు,కురుగంటి నాగభూషణం, సీతారామ మూర్తి , గాలి శ్రీనివాస రావు,పాలుట్ల రవికిరణ్ , దేవులపల్లి విశ్వనాథ శాస్త్రీ,"ల సహకారములతో అందజేశారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గ్రామ స్థాయి నుండి స్థానికంగా వున్న క్రీడాకారులను వెలికితీయడానికి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయని, డిసెంబర్ 26వ తేది నల్లపాడులోని లయోలా పబ్లిక్ స్కూల్‌లో జరిగే ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలలో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని క్రీడాకారులందరిని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన '2కేఎమ్ వాకథాన్' ర్యాలీని స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ నుండి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజకుమారి, మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, కమిషనర్ కీర్తి చేకూరిలతో కలసి జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ నుండి మార్కెట్ సెంటర్ వరకు సాగింది. హిందూ కాలేజీ కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి ఆడుదాం ఆంధ్ర విజయవంతానికి నినాదాలు చేసారు. ర్యాలీ అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ డిసెంబర్ 26వ తేదీన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గుంటూరు జిల్లా నుండి ప్రారంభించడం ఎంతో సంతోషంగా వుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకే సుమారు 1 లక్ష 25 వేల మంది ఈ క్రీడలలో పాల్గొనటానికి ముందుకు వచ్చారని, వీరిని మనమందరం అభినందించాలన్నారు. ర్యాలీలో డిప్యూటీ మేయర్లు సజీలా, బాలవజ్ర బాబు, డిప్యూటీ కలెక్టర్ కె.స్వాతి, డిఆర్‌ఓ చంద్ర శేఖర రావు, ఆర్డిఓ శ్రీఖర్, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

పాస్టర్లకు నూతన వస్త్రాలు అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో ఆదివారం తాడేపల్లి 16వ వార్డులో క్రిస్మస్ పండుగ సందర్భంగా పాస్టర్లను నారా లోకేష్ పంపించిన నూతన వస్త్రాలను టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్, తాడేపల్లి పట్టణ టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు కంభం సాయి చంద్, అందజేశారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కార్యదర్శి యెశోద, తెలుగు యువత మంగళగిరి నియోజకవర్గం ఉపధ్యక్షులు తాడి బోయిన భాస్కర్, సీనియర్ నాయకులు శంకర్ రావు, తాడి బోయిన గోపి, కొల్లూరు వెంకటరమణ, శ్రీను మాస్టర్, తాడేపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్, బిల్లా మహేష్ సంయుక్త సహకారంతో టిడిపి తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో తాడేపల్లి నులకపేటలోని చిరు వ్యాపారులకు 10 తోపుడు బండ్లను అందజేశారు.

13వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర-తాడేపల్లి: అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ యూని యన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 13వ రోజు చేరింది. తాడేపల్లి నులకపేట తహసీల్దార్ కార్యాలయం ఎదురు సమ్మె శిబిరంలో అంగన్వాడీలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు తుడిమెల్ల వెంకటయ్య, సీఐటీయూ నాయకులు వేముల దుర్గారావు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

డీవీసీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-పెదకాకాని: అందరికీ వైద్యం అందాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామంలోని అడ్డకట్ట సెంటర్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసన్, జనరల్ సర్జరీ, ఎముకలు, కీళ్లు, న్యూరో, స్త్రీల ప్రసూతి వైద్య విభాగాలకు సంబంధించిన నిపుణులైన వైద్యులు 530 మందికి పైగా రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరాన్ని ట్రస్ట్ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ప్రారంభించారు. హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, సీఓఓ పర్యవేక్షించారు.

మొక్కల పెంపకంపైనే మానవుని మనుగడ

విశాలాంధ్ర-మంగళగిరి: మొక్కల పెంపకం ద్వారా సకా లంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధి చెందితేనే మానవుని మనుగడ సాధ్యమ వుతుందని కేఎల్ యూనివర్సిటీ వ్యవసాయ కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి.రత్న ప్రసాద్ ప్రజలకు సూచించారు. ఆదివారం మంగళగిరి మండలంలోని ఖాజా గ్రామంలో వర్సిటీ వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు రావెప్ కోర్సులో భాగంగా మొక్కలు నాటినట్లు ఆయన తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని మొక్కల పెంపకంపైనే పర్యావరణ సమతుల్యత ఆధారపడి ఉందని డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ సిహెచ్.హనుమంతరావు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం రెండు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలను స్వీకరించి సామాజిక సేవలో భాగస్వాములు కావాలని వ్యవసాయ కళాశాల విభాగాధిపతి డాక్టర్ బి. బాలకృష్ణ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి అధ్యాపకులు డాక్టర్ అబ్దుల్ బాసిత్, డాక్టర్ బివిఎస్ కిరణ్ కోర్సు ఇంచార్జిలుగా వ్యవహరించారు. వైస్ ఛాన్సులర్ డాక్టర్ జి. పార్థసారధి వర్మ, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కే. సుబ్బారావు, అడ్వైజర్స్ డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ హబీబుల్లాఖాన్ పాల్గొన్నారు.

హిందువులపై దాడులు బాధాకరం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నేడు సమాజంలో హిందువులపై దాడులు జరుగుతుండటం బాధాకరమని గుంటూరు తూర్పు నియోజకవర్గ బిజెపి కన్వీనర్, ప్రముఖ సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నల్లచెరువు శ్రీ కోదండ రామ సాయినాథ దేవస్థానం నందు 'హిందూ సమ్మేళనం' అనే కార్యక్రమం సమరసత సేవ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఈ సమ్మేళనానికి డాక్టర్ ఉమాశంకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హిందువులు నిరంతరం సనాతన ధర్మాన్ని పాటిస్తూ నవ సమాజ జాగృతికి కృషి చేసేందుకు ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు. దేశ, విదేశాల్లో తమ తమ మాతృభాషకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. కానీ మన భారతదేశంలో మాత్రం దేశ విదేశాల మాతృభాషలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి మన మాతృభాషను మరుగున పడేయటం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మన పూర్వీకుల నుంచి అనాదిగా వస్తున్న ఆచార సాంప్రదాయాలను ఎవరు పాటించడం లేదని, నేటి యువతకు మన ఆచార సాంప్రదాయాలను తెలియజేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా అవసరం ఉందని అన్నారు. డాక్టర్ విజయభాస్కర్, డాక్టర్ రాధాబాయి, డాక్టర్ దావులూరి రమేష్, డాక్టర్ చింత రామకృష్ణ, సమరసత సేవా ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఒంటి కాలిపై అంగన్వాడీల నిరసన

విశాలాంధ్ర-తాడికొండ: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తాడికొండ పోలీస్ స్టేషన్ సమీపంలో అంగన్వాడీ వర్కర్లు , హెల్పర్లు చేస్తున్న దీక్ష ఆదివారానికి పద మూడవ రోజుకు చేరింది. వంటి కాలుపై నిరసన దీక్ష చేపట్టారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా తమ సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎడ్లపల్లి గాంధీ, రామ్మోహన్రావు, చింతల భాస్కరరావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కే జగన్ పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో పేకాట రాయుళ్లు

విశాలాంధ్ర-తాడికొండ: గుట్టు చప్పుడు కాకుండా పంట పొలాల రేకుల షెడ్డులో పేకాట ఆడుతున్న పేకాటరాయుళ్లను ఆదివారం పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు మోతడక గ్రామానికి చెందిన పదిమంది మోతడక పెద్దపరిమి గ్రామాల మధ్య పంట పొలాల్లో ఉన్న రేకుల షెడ్డులో పేకాట ఆడుతున్న సమాచారం పోలీసులకు అందింది ఈ నేపథ్యంలో పేకాట ఆడుతున్న పదిమంది వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు వారి వద్ద నుండి రూ.15,280లు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరచనున్నట్లు సీఐ సిహెచ్ ప్రభాకర్ తెలిపారు.

అగన్వాడీల సమ్మె ఆగదు: రాంబాబు

విశాలాంధ్ర-నరసరావుపేట: ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె ఆగదదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక గాంధీ పార్కు వద్ద అంగన్వాడీలు చేస్తున్న నిరాహార దీక్షలు ఆదివారం 13వ రోజు కొనసాగింది. ఈ దీక్షలను ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు ప్రారంభించి మాట్లాడారు. అంగన్వాడీల ప్రధానమైన అంశాలు చర్చకు రానివ్వకుండా ఉత్తిత్త అంశాలపై చర్చి జరిపి సమ్మెను విరమించుకోండి అని చెప్పి విజ్ఞప్తి చేయటం ఈ సమస్యకు పరిష్కారం కాదని, కనీస వేతనం రూ.26 వేలు, గ్రాడ్యుటీ రూ.5 లక్షలు ప్రధానంగా ఇవ్వాలని ఏఐటియుసిగా డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు మద్దతుగా రాష్ట్ర సహాయ కార్యదర్శి జే హెల్డా ఫ్లోరెన్స్, శోభ రాణి, విజయ్ కుమారి, విజయలక్ష్మి సిఐటియు జిల్లా కార్యదర్శి డి శివకుమారి, నాయకులు మెటల్దా, నిర్మల , మాధవి, ఇందిరా, భాగ్యలక్ష్మి, ఆదిలక్ష్మి, కవిత, ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, జమ్ముల వెంకటేశులు, దాసరి వరహాలు, లక్షాధికారి తదితరులు పాల్గొన్నారు.

సంసిద్ పాఠశాలలో క్రీడా మహోత్సవాలు

విశాలాంధ్ర-శావల్యాపురం: మండలం లోని కనమర్లపూడి సమీపంలోని సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్ నందు క్రీడామహోత్సవాలను రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించనట్లు పాఠశాల ప్రిన్సిపల్ అబ్దుల్ జమీర్ ఆదివారం తెలిపారు. క్రీడామహోత్సవాలకు ముఖ్య అతిథిగా సంసిద్ గ్రూఫ్ ఆఫ్ స్కూల్స్ సీఈవో ఇందుశానో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడాపోటీలను ప్రారంభించారు. 1వ తరగతి నుండి 8వతరగతి వరకు విద్యార్థులకు రన్నింగ్, లాంగ్ జంప్, షార్ట్పుట్, కబడ్డీ, కోకో తదితర క్రీడాపోటీలను నిర్వహించి విజేతలకు ప్రశంసాపత్రాలు, మెమొంటోలను బహూకరించారు. పాఠశాలలో క్రీడాపోటీలలో మంచి ప్రతిభ కనబరచి ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన రెడ్, గ్రీన్ హౌస్ విద్యార్థులను సీఈవో, ప్రిన్సిపల్ ప్రత్యేకంగా అభినందించారు. సీఈవో మాట్లాడుతూ బాలబాలికలలో క్రీడలపై ఆసక్తిని పెంపొందింపజేసేందుకు క్రీడామహోత్సవాలను నిర్వహించడం జరిగిందని, విద్యార్థులు చిన్నతనం నుండే క్రీడలలో బాగా రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకొన్నాయి. క్యాంపస్ మేనేజర్ అజయ్ కుమార్, కోఆర్డినేటర్లు సురేఖ. దిల్షాషీన్, పీఈటీలు శ్రీరావు, బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-శావల్యాపురం: పేదవాడికి ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో బీదచేంజ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజలనుండి విశేష స్పందన లభించింది. మండలంలోని చినకంచర్ల గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం సర్పంచ్లు పూరేటి నాగేశ్వరరావు, పాపసాని విజయలక్ష్మి బాబారావులు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిదులు మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. విజయవాడ హెల్ప్ హాస్పిటల్, బీదచేంజ్ స్వచ్ఛంద సంస్థ వారి సౌజన్యంతో నిర్వహించని వైద్య శిబిరంలో డాక్టర్ సాయి, శివప్రసాద్ లు పాల్గొని 110 మందికి ఇసిజి, 2డి ఎకో వైద్య పరిక్షలు నిర్వహించారు. మెరుగైన వైద్యం కోరకు 20 మందిని అసుపత్రికి సిఫార్సు చేయడమైనదని తెలిపారు. ఈకార్యక్రమంలో పాపసాని సురేష్, పూరేటి నాగరామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ప్లాన్ ప్రకారం దేవస్థానం అభివృద్ధి

విశాలాంధ్ర-దుర్గి: మండల పరిధిలోని నిదానంపాడులో వేంచేసియున్న శ్రీలక్ష్మి అమ్మవారి దేవస్థానమును మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేస్తామని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా రూ.3.70 కోట్ల నిధులతో దేవస్థానం వద్ద చేపట్టనున్న ఐదు అంతస్తుల రాజగోపురం(గాలిగోపురం), వసతి గదుల పనులకు దేవాదాయ ధర్మాదాయ శాఖా అనుమతి మంజూరు చేశారు. ఈసందర్భంగా ఆయన పురోహితుల వేదమంత్రోచ్ఛరణాల నడుమ రాజగోపురం, వసతి గదుల నిర్మాణ పనులకు ఆదివారం భూమిపూజ గావించారు. అనంతరం దేవస్థానం వద్ద దాతల సహకారంతో నిర్మించిన వాటర్ ప్లాంట్, రెండు వసతి గదులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవస్థానం వద్ద అభివృద్ధి పనులను దశల వారీగా అభివృద్ధి చేసేందుకు కంకణబద్దులై ఉన్నామని చెప్పారు. తొలత ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో సాదర స్వాగతం పలికి దేవస్థానం సన్నిధికి తోడ్కొని వెళ్ళి ప్రత్యేక పూజలు చేయించి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం శాలువాతో సన్మానించి తీర్థప్రసాదములు అందజేశారు. ఆయన వెంట ఎంపిపి యేచూరి సునీత సాయి శంకర్, యార్డు ఛైర్మన్ వెలిదండి గోపాల్, మండల పార్టీ అధ్యక్షులు ఉన్నం పెద్దబాయి,డీఈ జనార్దన్, ఏఈ మాధవరెడ్డి, కాంట్రాక్టర్లు సూరిబాబు, గంగయ్య, యరబోతుల శ్రీనివాసరావు, గొంది నాసరయ్య, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

గుర్తింపునకు పిరమలై కల్లర్ కులస్తుల వినతి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రాష్ట్రంలో సుమారు 75 ఏళ్లుగా నివసిస్తున్నా ఎలాంటి గుర్తింపు లేదని, ఏపీ ప్రభుత్వం తమకు కుల ధ్రువీకరణ పత్రాలు కూడా మంజూరు చేయడం లేదని చిలకలూరిపేట పిరమలై కల్లర్ కుల సంఘం సభ్యులు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావుకు విన్నవించారు. ఆదివారం ఈ మేరకు ప్రత్తిపాటికి వినతిపత్రం అందించారు. తమిళనాడు నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి మిఠాయిలు తయారుచేసి చిల్లర దుకాణాలకు వేస్తూ జీవనం సాగిస్తున్నామని వారు ప్రత్తిపాటికి తెలిపారు. పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలన్న, ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలన్న గుర్తింపు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రత్తిపాటి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ప్రత్తిపాటి పుల్లారావు ఈ విషయాన్ని టీడీపీ అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

సొంతగూటికి బుజ్జి, వరప్రసాద్

విశాలాంధ్ర-పెదకూరపాడు: జిడిసిసి బ్యాంక్ మాజీ డైరెక్టర్ నెలకుదిటి వరప్రసాద్, బుజ్జి, సీనియర్ వైసీపీ నేత కంచేటి సాయి, దండ నాగేంద్రం అభిమానులు కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున వాహనాలతో ఆదివారం నియోజకవర్గం నుండి వేలాది మంది ప్రజలు, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలు అన్ని వర్గాల ప్రజలు నియోజకవర్గంలో దాదాపు దాదాపు పది వందల వాహనాలతో మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌కు తరలి వెళ్లాయి. పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు కొమ్మలపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో చంద్రబాబు సమక్షంలో బుజ్జి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు తమపై ఉంచిన నమ్మకాన్ని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపునకు కృషి చేస్తానని, ఈసారి ఎన్నికల్లో పెదకూరపాడు నియోజకవర్గం టీడీపీదేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర నాయకులు అచ్చం నాయుడు కొమ్మాలపాటి శ్రీధర్ జీవి ఆంజనేయులు నియోజకవర్గం నాయకులు కంచేటి సాయి దండ నాగేంద్ర అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

మనుగడ కోల్పోతున్నామనే భావనలో వైసీపీ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాష్ట్రంలో రైతులకు కష్టం, నష్టం వస్తే వ్యవసాయ శాఖ, జలవనరుల శాఖ మంత్రులు మాట్లాడే మాటలు చూస్తుంటే రాజకీయ మనుగడ కోల్పోతున్నామనే భావనలో వైసీపీ పార్టీ ఉందని, మంత్రి అంబటి రాంబాబు పోస్ట్ మార్టం అనే వ్యాఖ్యలు వైసీపీ రాజకీయ దిగజారుడు తనానికి మొదటి మెట్టు అని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఆలపాటి మాట్లాడుతూ యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్రకు వైసీపీ నాయకులు రకరకాల అడ్డంకులు, ఆంక్షలు సృష్టించారని.. కానీ ప్రజల మద్దతు అండదండలతో యువగళం పాదయాత్రను విజయవంతం చేసారన్నారు. సొంత ఎమ్మెల్యేలను భయపెట్టి నియోజకవర్గ మార్పులు అంటూ డబ్బులు దోచుకోవడానికి మరో మోసానికి జగన్ తెర తీశారని అన్నారు.

లోకేష్ అంటే జగన్‌కు ఎందుకు భయం ?: ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అంటే జగన్‌రెడ్డికి ఎందుకంత భయం? ఎందుకంత అభద్రత అని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. లోకేష్ యువగళం సాగిన తీరు, పాదయాత్ర ముగింపుసభకు వచ్చిన స్పందన చూసిన తర్వాత జగన్‌లో ఆ భయం మరింత పెరిగిందని ప్రత్తిపాటి అన్నారు. నవశకం సభ విజయవంతమైన తర్వాత జగన్ ప్రభుత్వంలో అలజడి, మళ్లీ సీఐడీని ఉసిగొల్పుతున్న తీరే అందుకు నిదర్శనంగా కనిపిస్తోందన్నారు. లోకేశ్ యువగళం పాదయాత్ర విజయవంతంగా ముగిసిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ జోన్-2 ఇన్‌ఛార్జిగా కూడా ఉన్న ప్రత్తిపాటి పుల్లారావును చిలకలూరిపేట నియోజకవర్గ టీడీపీ నాయకులు ఘనంగా సత్కరించారు. చిలకలూరిపేట నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, నాదెండ్ల, చిలకలూరిపేట, యడ్లపాడు మండలాల టీడీపీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మదన్ మోహన్, కామినేని సాయిబాబు ప్రత్తిపాటిని శాలువాతో సన్మానించారు.

మంగళగిరి అసెంబ్లీ సీటు జనసేనకే ఇవ్వాలి

విశాలాంధ్ర-మంగళగిరి: టీడీపీ, జనసేన పార్టీల పొత్తులో భాగంగా మంగళగిరి అసెంబ్లీ సీట్లు జనసేన కేటాయించాలని ఆదివారం జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన ఎంటిఎంసి జనసేన పార్టీ కమిటీ సమావేశంలో తీర్మానించినట్లుగా అధ్యక్షులు ఎంవి మారుతీ రావు తెలిపారు. అసెంబ్లీ సీటు బీసీలకే కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లపల్లి శ్రీనివాస రావు, జనసేన పార్టీ నాయకులు బి విజయ శేఖర్, బి కోమలి, షేక్ సుభాని, డి శివ నాగేంద్రం, బి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మర్రి రాజశేఖర్‌ను కలిసిన గంజి చిరంజీవి

విశాలాంధ్ర-మంగళగిరి: వైసీపీ గుంటూరు-కృష్ణా జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ మర్రి రాజశేఖర్‌ను ఆ పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ గంజి చిరంజీవి, వైసిపి మంగళగిరి పట్టణ అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావులు ఆదివారం చిలకలూరిపేటలో మర్యాద పూర్వకంగా కలిశారు. మర్రి రాజశేఖర్‌కు శాలువా కప్పి బొకే అందజేశారు. మునగాల మల్లేశ్వరరావు వైసీపీ మంగళగిరి పట్టణ అధ్యక్షుడిగా నియమితులైనందుకు మర్రి రాజశేఖర్ అభినందనలు తెలిపారు. జగన్మోహన్ రెడ్డిని మరో సారి ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు.

బీసీ సంక్షేమ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఖాసీం సైదా

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: పిడుగురాళ్ల పట్టణ ప్రధాన బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా దూదేకుల ఖాసీం సైదా నియమితులయ్యారు. పిడుగురాళ్ల పట్టణంలోని షాదీఖానాలో జరిగిన బిసి సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు యామ మురళి, రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు యడవల్లి ఏడుకొండలు గౌడ్ చేతులమీదుగా నియామక పత్రాన్ని అందచేశారు, ఈ సందర్భంగా ఖాసీం సైదా మాట్లాడుతూ బీసీలు యొక్క ఐక్యత కొరకు కృషి చేస్తానని తీసేస్తానని, తనకు ఇచ్చిన పదవిని బాధ్యతగా నిర్వహిస్తానని తెలియజేశారు.

బుల్లెట్ బండెక్కిన శాంతా క్లాజ్

విశాలాంధ్ర-సత్తెనపల్లి: క్రిస్మస్ పండుగ వేళల్లో శాంతా క్లాజ్ గుర్తుకు తెస్తూ సత్తెనపల్లిలో జై భీమ్ రావు భారత్ పార్టీ(జేబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ వినూత్నంగా శాంతా క్లాజ్ వేషంలో బుల్లెట్ బండెక్కి సత్తెనపల్లి పురవీధుల్లో తిరుగుతూ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఒక రాజకీయ నాయకుడిగా ప్రజల సమస్యలపై నిత్యం గళమెత్తే జొన్నలగడ్డ వినూత్నంగా శాంతా క్లాజ్ ఆ వేషం లోబుల్లెట్ బండెక్కి ప్రజలను పలకరించుకుంటూ వెళుతుండటంతో చూపరులను అలరించారు. క్రిస్మస్ సందర్భంగా పలువురికి నిత్యావసర సరుకులు, నూతన వస్త్రాలు అందజేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాతంగి సుధాకర్ రావు నాయకులు వర్ల వెంకటేశ్వర్లు, జడ కమల్ కుమార్ మహంకాళి వెంకటరావు, నందిగం గురవయ్య, చిట్టిబాబు, చెన్నంశెట్టి రామకృష్ణ, బొక్క భాస్కరరావు, కొరబండి రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ వైసీపీ యువజన విభాగం అధ్యక్షులుగా శెట్టి ఆనంద్

విశాలాంధ్ర-సత్తెనపల్లి: పట్టణ వైసీపీ యువజన విభాగం అధ్యక్షులుగా శెట్టి ఆనంద్ నియమితులైనట్లు ఆదివారం పట్టణ వైసీపీ అధ్యక్షుడు సహేరా మౌలాలి తెలిపారు. ఈసందర్భంగా శెట్టి ఆనంద్ మాట్లడుతూ తనపై నమ్మకంతో యువజన సంఘం అధ్యక్షుడిగా నియమించిన మంత్రి అంబటి రాంబాబుకి, నాయకులకు అయన కృతజ్ఞతలు తెలిపారు. ఆనంద్ నియామకం పట్ల సత్తెనపల్లి పార్టీ తరపున పలువురు అభినందనలు తెలిపారు.

నాయీ బ్రాహ్మణులను మోసం చేస్తున్న జగన్

విశాలాంధ్ర-పెదకూరపాడు: సంక్షేమం పేరుతో అధికారం లోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమం చేయకపోగా సంక్షోభాన్ని సృష్టించారని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్రంలో నాయి బ్రాహ్మిన్ల సమస్యల పై గత ప్రభుత్వం చంద్రబాబు ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మిన్లకు కార్పొరేషన్ ద్వారా ఒక్కొక్క సభ్యునికి సబ్సిడీ రూపంలో లక్ష రూపాయలు, బ్యాంక్ ఋణం ద్వారా లక్ష రూపాయలు మొత్తం కలిపి 2 లక్షల రూపాయలు కల్పించి, వారికి ఏ వ్యాపారం చేసుకోవటానికైనా వెసులుపాటు కల్పిస్తే, ఈ రోజు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం పేరుతో 10వేల రూపాయలు ఇవ్వటం ఎలా సంక్షేమం అవుతొందని, దీని పై వైసిపి లో ఉన్న ప్రజా ప్రతినిధులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని ప్రశ్నించారు. నాయి బ్రాహ్మిన్లకు కార్పొరేషన్ల ద్వారా సరిపడా నిధులు కేటాయించాలని, లేని పక్షంలో రాష్ట్రంలో ఉన్న నాయి బ్రాహ్మిన్ల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వైసిపి ప్రభుత్వాన్ని మద్దిరాల గంగాధర్ హెచ్చరించారు.

కోటేశ్వరి సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మాచర్ల: మహిళలు అన్ని రంగాలలో రాణించాలని మహిళాభివృద్ధికి వైఎస్‌ఆర్సీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని నరిశెట్టి కళ్యాణ మండపంలో జరిగిన పూజిత మహిళా సొసైటీ ఆఫ్ సోషల్ డెవలప్మెంట్ అధ్యక్షురాలు ఎర్రబోతుల కోటేశ్వరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సొసైటీ నిర్వాహకురాలు కోటేశ్వరి సొసైటీని ఏర్పాటు చేసిన కొద్ది రోజుల్లోనే టైలరింగ్ కోర్సులను నేర్పించి ఎక్కువ మంది మహిళలకు ఉపాధి కల్పించడం సంతోషకరమన్నారు. మహిళలు అందరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం కుట్టు మిషన్ కోర్సులు పూర్తిచేసిన 70 మంది మహిళలకు మిషన్లను అందజేశారు. మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, మాజీ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, పోలా శ్రీనివాసరావు , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యర్రబోతుల శ్రీనివాసరావు, ఎరబోతుల కోటేశ్వరరావు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.